ఆంధ్రజ్యోతి
మా అక్షరం- మీ ఆయుధం

Date: September 14, 2017





బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఆచార్యులు, విద్యార్థులు...విద్యార్థులకు బహుమతి అందిస్తున్న కలెక్టర్

**ఎంవీపీ కాలనీ:** అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఐఐఎం విశాఖపట్నంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 2016-18 బ్రోచర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. 'స్వచ్ఛ పఖ్వాడా'లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. నగరంలో పచ్చదనం, పరిశుభ్రత పరిఢవిల్లేందుకు అవసరమైన సూచనలు, సలహాలు విద్యార్థులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, ఆచార్య చంద్రశేఖర్, ఆచార్య చరణ్‌సింగ్, ఈశ్వర్ మూర్తి, అనిర్బన్ ఘటక్, మహ్మద్ జావెద్, విద్యార్థి నాయకుడు అనూప్ మహాపాత్ర పాల్గొన్నారు.